Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శుక్రవారం 18/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం

### ⏭ ప్రభుత్వ భూముల వివరాల సేకరణ



**టి మీడియా , సెప్టెంబర్ 17 , సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలోని మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సంబంధించిన భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ ఫామ్?హౌస్?కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లు, గతంలో ఉన్న రైతుల పేర్లు, ప్రస్తుత రికార్డులను రెవెన్యూ అధికారులు నివేదికల రూపంలో తయారు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఎర్రవల్లి ఫామ్?హౌస్?పై అధికారులు దృష్టి సారించారు.

# అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం



### ⏭ సీఎం రేవంత్‌రెడ్డి

**టి మీడియా , సెప్టెంబర్ 17 ,హైదరాబాద్ బ్యూరో :** తరతరాల అణచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ అని అభివర్ణించారు.

అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ప్రజా చైతన్యాన్ని రగిలించిందని తెలిపారు. సెప్టెంబరు 17వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు గన్‌పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోలపరిచాయి సమ్మక్క–సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ తెలంగాణ గడ్డ స్వభావమని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించిందన్నారు. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అణచివేతలు చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయని గుర్తు చేశారు. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడిందని, (మిగతా 2లో)

# రేవంత్‌రెడ్డి ఆస్తులపై విచారణకు సిద్ధమా..?



### ⏭ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టి మీడియా , సెప్టెంబర్ 17 ,హైదరాబాద్ బ్యూరో :** సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు చెప్పారని బీఆర్ఎస్? వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ ఆస్తులపై సిట్టింగ్ జడ్జి విచారణకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి కూడా తన కుటుంబ ఆస్తులపై విచారణకు సిద్ధమా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏ వ్యాపారాలు చేసి సీఎం, ఆయన సోదరులు అన్ని ఆస్తులు సంపాదించారని నిలదీశారు. తమను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసి వాళ్లకు నచ్చినట్లుగా సభ నిర్వహించుకుంటున్నారని కేటీఆర్? విమర్శించారు.

**కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి**

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందని రేవంత్ రెడ్డి విషప్రచారం చేశారన్న కేటీఆర్ నిన్న అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్‌కు 67 ఎకరాలు మాత్రమే ఉందని సీఎం ఒప్పుకున్నారని తెలిపారు. ఇన్ని రోజులు విషప్రచారం చేసినందుకు కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పుట్టినప్పటి నుంచి మా కుటుంబ ఆస్తులెన్నో విచారణకు తాము సిద్ధమని సవాల్ చేశారు. పుట్టినప్పుడు రేవంత్ రెడ్డి ఆస్తులెన్ని ఇప్పుడు ఎన్నో విచారణకు సిద్ధమా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు వ్యవసాయం అంటే మక్కువ సీఎంగా ఉన్నా వ్యవసాయం చేశారని గుర్తు చేసుకున్నారు.

**రేవంత్ రెడ్డి సెల్ఫ్‌గోల్ వేసుకున్నారు**

రేవంత్ రెడ్డి లాగా కేసీఆర్ భూమిని ఆటవస్తువుగా చూడలేదని కేటీఆర్ తెలిపారు. చట్ట ప్రకారం కేసీఆర్ కొన్న భూములపై రేవంత్ రెడ్డి బురద జల్లుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ఆస్తులపై బురదజల్లి రేవంత్ రెడ్డి సెల్ఫ్‌గోల్ వేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాలు ఉండేవని, అప్పట్లోనే కేసీఆర్ ఇళ్లు రెండెకరాల్లో ఉండేదని, చింతమడకలోని రెండెకరాల ఇంటిని కూడా ప్రభుత్వ స్కూల్‌కు ఇచ్చారని వెల్లడించారు.

**రేవంత్ రెడ్డి తిరిగిన కారు కేఎల్ శ్రీధర్‌రెడ్డిది కాదా?**

తాను హార్వర్డ్ వర్సిటీలో చదివానని సీఎం చెబుతున్నారని, తనకు వీసా ఇవ్వరా అని రేవంత్ రెడ్డి (మిగతా 2లో)

# పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్షలు



### ⏭ ఎస్ఐలకు నవంబర్ 29

### ⏭ కానిస్టేబుల్ కు డిసెంబర్ 20న

**టి మీడియా , సెప్టెంబర్ 17 ,హైదరాబాద్ బ్యూరో :** పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలు అధికారులు విడుదల చేశారు. ఎస్ఐ అభ్యర్థులకు నవంబర్ 29న ప్రాథమిక పరీక్ష, కానిస్టేబుల్ అభ్యర్థులకు డిసెంబర్ 20న రాతపరీక్ష నిర్వహించనున్నారు.

1,46,220 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు

పోలీసుశాఖలో జులై 29న పలు విభాగాల్లో 7,437పోస్టులకు పోలీసు నియామక బోర్డు నోటిఫికేషన్లు ఇచ్చిన విషయం తెలిసిందే. 7,437పోస్టులకు మొత్తం 5,77,064 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది దరఖాస్తు చేసుకున్నారు. పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నవారిలో 1,46,220 మంది మహిళలు ఉన్నారు.

# యూపీఐ ఛార్జీలపై ఆందోళన



### ⏭ దేశవ్యాప్తంగా నిరసనలకు దిగుతామని వార్నింగ్!

**టి మీడియా , సెప్టెంబర్ 17 , ఢిల్లీ బ్యూరో :** యూపీఐ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ ఎం డి ఆర్ విధించే నిర్ణయంపై వ్యాపారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రూ.2 వేలకుపైగా విలువైన లావాదేవీలపై ఛార్జీలు విధించడాన్ని వ్యాపార సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. దిల్లీకి చెందిన ప్రముఖ వ్యాపార సంఘం 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' ఈ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా వ్యాపారులు నిరసనలకు దిగుతారని హెచ్చరించింది.

**పెట్రోల్ బంక్‌లపై అదనపు భారం**

దేశవ్యాప్తంగా పలువురు పెట్రోల్ బంక్ నిర్వాహకులు తమను సంప్రదించి ఆందోళన వ్యక్తం చేశారని సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. రూ.2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై ఎం డి ఆర్ విధిస్తే, ఆన్‌లైన్ చెల్లింపులను స్వీకరించడం నిలిపివేయాల్సి రావచ్చని వారు చెబుతున్నారని పేర్కొన్నారు. సాధారణంగానే కారులో పెట్రోల్ లేదా డీజిల్ నింపినప్పుడు బిల్లు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఉంటుందని గోయల్ వివరించారు. ట్రక్కులకు ఇంధనం నింపితే బిల్లు రూ.10 వేలు దాటుతుందని చెప్పారు. మరోవైపు పెట్రోల్ బంక్ నిర్వాహకులకు లీటరుకు లభించే కమిషన్ చాలా తక్కువగా రూ.3 నుంచి రూ.4 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై ఎం డి ఆర్ భారం పడితే తమ లాభాలపై ప్రభావం చూపుతుందని పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. (మిగతా 2లో)

# మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తి




### ⏭ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

**టి మీడియా , సెప్టెంబర్ 17 ,హైదరాబాద్ బ్యూరో :** మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్? అన్నారు. 1947 ఆగస్టు 15 నుంచి జాతి నిర్మాణం కోసం పోరాటం మొదలైందని తెలిపారు. హైదరాబాద్ విముక్తి కోసం 1948లో ఆపరేషన్ పోలో చేపట్టారని, పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. భారత్‌లో హైదరాబాద్ అంతర్భాగం కావడానికి మహనీయులు బలిదానాలు చేశారని స్మరించుకున్నారు. హైదరాబాద్ విముక్తిలో సర్దార్ వల్లభ్?భాయ్ పటేల్ కృషి ఎంతో ఉందని, అది బలమైన భారత్ నిర్మాణానికి దోహదం చేసిందన్నారు.

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి మీద పాట రూపంలో అద్భుతమైన కార్యక్రమం నిర్వహించారు. నృత్య రూప ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

తెలంగాణ విమోచన దినోత్సవ వట్టడుకలో కేంద్రమంత్రి కిషన్?రెడ్డి ప్రసంగిస్తూ నిజాం అద్భుత పాలన చేశాడన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ అసెంబ్లీలో సీఎం వ్యాఖ్యలు శోచనీయమని నిప్పులు చెరిగారు. నిజాం అంత మంచొడైతే వందేమాతరం రాంచందర్?రావు, భాగ్యరెడ్డి వర్మ, బండి యాదగిరి, కోదాటి నారాయణ రావు, రాంజీగోండు, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణారావు, రావి నారాయణ రెడ్డి, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, ఆరుట్ల లక్ష్మినరసింహారెడ్డి, ముఖ్దుం మొహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, ప్రభాకర్?రావు, కుమురం భీం, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, సుద్దాల హనుమంతు, నారాయణరావు పవార్? వంటి యోధులు ఎందుకు పోరాటం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. నిజాం మీద భారత ఆర్మీ ఎందుకు యుద్ధం చేసిందో చెప్పాలని అన్నారు. (మిగతా 2లో)

# స్కూల్‌లో ఫుడ్ పాయిజన్




**● 20 మంది విద్యార్థులకు అస్వస్థత**

**టీ మీడియా, సెప్టెంబర్ 17, సంగారెడ్డి:**

జిల్లా మునిపల్లి మండలం పెద్దలోడి గ్రా హైస్కూల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్ ఇంట్లో నిన్న జరిగిన ఓ ఫంక్షన్‌లో మిగిలిన ఆహారాన్ని మధ్యాహ్నం పాఠశాలలో విద్యార్థులకు పెట్టినట్లు సమాచారం. భోజనం చేసిన అనంతరం సుమారు 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.విద్యార్థులతో పాటు వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్ కూడా అస్వస్థతకు గురయ్యారు. ఆయన పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మరో 15 మంది విద్యార్థులకు సదాశివపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మరో ఐదుగురు విద్యార్థులను సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు..ఘటన విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురై ఆస్పత్రులకు చేరుకుంటున్నారు. విద్యార్థులకు ఏ ఆహారం పెట్టారు? ఆహారం నాణ్యతను పరిశీలించారా? ఘటనకు అసలు కారణమేంటి? అనే అంశాలపై అధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది.

# అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం

(మొదటి పేజీ తరువాయి)

నిజాం ఆంధ్ర మహాసభ, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు రగిలాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాటం చేశారని అన్నారు. రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నర్సింహా రెడ్డి, చాకలి ఐలమ్మ వంటి యోధులు పోరాటాలకు నాయకత్వం వహించడం గొప్ప విషయమన్నారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారని వివరించారు.

రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన

ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వానికి లొంగిపోయినట్లు సీఎం తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైందన్నారు. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం సెప్టెంబరు 17వ తేదీ అని గుర్తుచేశారు.

సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడుతోందని చెప్పారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలుగా ఉందని, దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం ఇది అధికమని అన్నారు.

2.25 లక్షల మందికి కొత్త పింఛన్లు

కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నామని, పెండింగ్ ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని సీఎం చెప్పారు. తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలని, ఆర్థిక స్వావలంబన సాధించాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. 1.06 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, 2.25 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రకటించారు. ప్రతి కుటుంబం ఆత్మ గౌరవంతో జీవించాలనేది తమ ప్రభుత్వ ఆశయమన్నారు. హైదరాబాద్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి పంపినట్లు గుర్తు చేశారు.

# మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయాలు, అధికారం కోసం ఎంతకైనా దిగజారుతామనే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు.

తెలంగాణ చరిత్రను తెరమరుగు చేసే ప్రయత్నాలు

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి నిజాం గొప్ప వాడని పొగుడుతున్నారని, ఇలాంటి వారి డీఎన్ఏను పరీక్షించాలని కేంద్రమంత్రి బండి సంజయ్? విమర్శించారు. తెలంగాణ చరిత్రను తెరమరుగు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలియజెప్పే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అవినీతి, ఆరోపణలు లేకుండా పాలన చేస్తుందని వివరించారు. తెలంగాణలో మార్పు కోసం రాష్ట్ర ప్రజలు ఆలోచించాలన్నారు.

రజాకార్ల దౌర్జన్యాలను దాచి పెట్టారు

13 నెలలు ఆలస్యంగా తెలంగాణ గడ్డకు స్వాతంత్ర్యం వచ్చిందన్న బండి సంజయ్, రాష్ట్ర ప్రజలపైన జరిగిన మారణకాండను పాలకులు 80 ఏళ్లుగా తొక్కి పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మజ్లీస్?కు భయపడి, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రజాకార్ల దౌర్జన్యాలను దాచి పెట్టారని అన్నారు. రజాకార్ల సంస్థ 1940లో ప్రారంభించి హిందువులు, దేవాలయాలపై దాడులు చేశారని తెలిపారు. తెలుగు అనాగరిక భాష అని నిషేధించి పరభాష అయిన ఉర్దూను మన మీద రుద్దారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాంను పొగడటం సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. నిజాం గొప్పవాడైతే చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, మల్లు స్వరాజ్యం, రావి నారాయణ రెడ్డి వంటి వారు ఎందుకు పోరాటం చేశారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. నిజాం మంచోడు అయితే తెలంగాణ గ్రామ గ్రామన ఎందుకు బురుజులు కట్టుకున్నారో సీఎం చెప్పాలని నిలదీశారు.

మజ్లీస్ పార్టీ అరాచకాలు

నిజాం పోయిన ఆయన వారసత్వమైన మజ్లీస్ పార్టీ అరాచకాలు సృష్టిస్తోందని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 1980 నుంచి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ డిమాండ్ చేస్తూ వస్తుందని? అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐదేళ్లుగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2029లో బీజేపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రతి గ్రామ గ్రామాన అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్టేషన్ బెయిల్ కోసం రూ.10లక్షల లంచం

**● కీసర సీఐ, ఎస్సై అరెస్ట్,**

**చేసిన ఏసీబీ**

**టి మీడియా , సెప్టెంబర్ 17 ,హైదరాబాద్ బ్యూరో :**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం అర్ధరాత్రి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సోదాలు చేయడం కలకలం సృష్టించింది. కీసర సర్కిల్ ఇన్స్?పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, ఓ కేసు విషయంలో నిందితుడికి స్టేషన్? బెయిల్ ఇచ్చేందుకు సీఐ ఏకంగా రూ.10 లక్షలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నిందితుడితో రకరకాల పనులు చేయించుకున్నారు.

ఎస్సైకి డబ్బు తీసుకునే బాధ్యత

కొన్ని రోజులు బిర్యానీలు, కూల్ డ్రింక్స్ తీసుకురావాలంటూ స్థాయి మరచి అధికారిన్ని దుర్వినియోగ పరచి వేధింపులకు గురి చేశారు. ఆ వేధింపులు తట్టుకోలేకపోయిన బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మరోవైపు లంచంగా డిమాండ్ చేసిన డబ్బు తీసుకునే బాధ్యతను సీఐ ఎస్సైకి అప్పగించారు. ఈ సమాచారంతో ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్ ఆధ్వర్యంలో అధికారులు రంగంలోకి దిగారు.

గణేశుల నిమజ్జనం విధుల్లో ఉండి రూ.5 లక్షల లంచం

కీసర చెరువుగట్టు వద్ద గణేశుల నిమజ్జనం విధుల్లో ఉన్న ఎస్సై రూ.5 లక్షల లంచం తీసుకున్నాడు. అదే సమయంలో ఏసీబీ అధికారులు అక్కడికి రావడం చూసిన ఎస్సై




జ్ఞానేందర్? రెడ్డి అక్కడి నుంచి వేగంగా పరుగులు పెట్టాడు. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఏసీబీ అధికారులను ముప్పుతిప్పలు పెట్టాడు. అనంతరం పూర్తి వివరాలు తెలుసుకున్న అధికారులు ఎస్సై జ్ఞానేందర్ రెడ్డి, సీఐ ఆంజనేయులును అరెస్టు చేశారు.

సీఐ, ఎస్సై ఇళ్లలోనూ సోదాలు

ఏసీబీకి పట్టుబడిన కీసర సీఐ ఆంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి ఇళ్లలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. సీఐ ఆంజనేయులు ఇంట్లో రూ.5 లక్షలు, ఎస్సై జ్ఞానేందర్ ఇంట్లో రూ.10 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. పలు స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలనూ స్వాధీనం చేసుకున్నారు.

బాణాసంచా కాల్చి సంబరాలు

పలు కేసుల విషయంలో లంచాల పేరుతో తీవ్రంగా వేధించేవారంటూ కీసర, బోగారం ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీబీ ట్రాప్‌పై స్పందించిన కొందరు స్థానికులు కీసర పోలీస్ స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. పలు కేసుల విషయంలో లంచం డబ్బులు డిమాండ్ చేస్తూ తమను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపిస్తున్నారు. తాజాగా ఈ ఇద్దరు పోలీస్ అధికారులు ఏసీబీకి పట్టుబడటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# వేల మైళ్ల దూరం... మానవత్వానికి దగ్గరే



**టీ మీడియా, సెప్టెంబర్ 17, సత్తుపల్లి:**

సత్తుపల్లికి చెందిన చిన్నారి ఛార్లెస్ ఫిన్నీ బ్లడ్ క్యాన్సర్ తో పోరాడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న అమెరికాలోని డల్లాస్‌లో నివాసం ఉంటున్న ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లగుళ్ల నరసింహారావు కుమారుడు చల్లగుళ్ల నిఖిల్.వెంటనే స్పందించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ.. సత్తుపల్లి చిన్నారి పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించడం నిఖిల్ మానవత్వానికి నిదర్శనం. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి,వైద్య చికిత్సకు ఆర్థిక చేయూత అందించడం నిజమైన మానవత్వానికి ప్రతీక. అవసరమైన సమయంలో అందించే ప్రతి సహాయం బాధిత కుటుంబానికి ఎంతో విలువైనదే.నిఖిల్ చేసిన ఈ మానవతా సహాయం మరికొందరికి స్ఫూర్తిగా నిలిచి, చిన్నారి వైద్యానికి తమ వంతు సహాయం అందించేందుకు ముందుకు వచ్చేలా చేయాలి.దూరం ఎంత ఉన్నా.. మానవత్వంతో స్పందించే మనసుకు హద్దులు ఉండవు.చల్లగుళ్ల నిఖిల్ మానవతా స్పందనకు అభినందనలు.

# రేవంత్‌రెడ్డి ఆస్తులపై విచారణకు సిద్ధమా..?

(మొదటి పేజీ తరువాయి)

వాపోతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మాదిరిగా డిగ్రీలు చదివిన వారు రాష్ట్రంలో కోటి వరకు ఉంటారేమోనని, జూబ్లీహిల్స్‌లో ఇల్లు కట్టడమెలా అని వారికి చెప్పవచ్చు కదా అని అడిగారు. రేవంత్ రెడ్డి ఏం వ్యాపారం చేసి సంపాదించారో తమకు తెలియదా, రేవంత్ రెడ్డి తిరిగిన కారు కేఎల్ శ్రీధర్‌రెడ్డిది కాదా, తిరుపతిరెడ్డి తిరుగుతున్న కారు కేఎల్ఎస్ సంస్థది కాదా, కేఎల్ఎస్ఆర్ మీ బినామీ అని మాకు తెలియదా అని నిలదీశారు. భూస్వామి కొండలరావును తమ కుటుంబ ఖాతాలో తోసేశారని వెల్లడించారు.

# యూపీఐ ఛార్జీలపై ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే క్రెడిట్ కార్డులపై ఛార్జీలు

క్రెడిట్ కార్డు లావాదేవీలపై ఇప్పటికే 0.8 శాతం నుంచి 1 శాతం వరకు ఎం డి ఆర్ విధిస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పుడు యూపీఐ చెల్లింపులపైనా ఛార్జీలు వస్తే తమపై అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే కొన్ని పెట్రోల్ బంకుల వద్ద "రూ.2 వేల కంటే ఎక్కువ విలువైన యూపీఐ చెల్లింపులు స్వీకరించరు" అని బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి రావచ్చని వ్యాపార సంఘాలు చెబుతున్నాయి. అయితే తాజా యూపీఐ విధానంలో ఇంధనం వంటి కొన్ని రంగాల్లో రూ.2 వేలకుపైగా లావాదేవీలకు శాతం ఆధారిత ఎం డి ఆర్ కు బదులుగా ప్రతి లావాదేవీకి రూ.5 ఫ్లాట్ ఎం డి ఆర్‌ఉటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఛార్జీ వినియోగదారుల నుంచి నేరుగా వసూలు చేయరాదని కూడా స్పష్టం చేసింది.

డిజిటల్ చెల్లింపులకు బ్రేక్ పడుతుందా?

ఎం డి ఆర్ ను వినియోగదారులపై కాకుండా వ్యాపారులపై విధిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, చివరకు దాని ప్రభావం వినియోగదారులపైనా పడే అవకాశం ఉందని సీటీఐ ప్రధాన కార్యదర్శి గుర్మీత్ అరోరా, రమేశ్ అహూజా పేర్కొన్నారు. ఢిల్లీలోని చాందినీ చౌక్, సదర్ బజార్, కరోల్ బాగ్, కన్నాట్ ప్లేస్, లజ్‌పత్ నగర్, సరోజినీ నగర్ వంటి ప్రధాన మార్కెట్లలో 70 శాతానికిపైగా వ్యాపారులు యూపీఐ చెల్లింపులు స్వీకరిస్తున్నారని సీటీఐ తెలిపింది. వ్యాపారులపై ఎం డి ఆర్ భారం పెరిగితే కొందరు నగదు చెల్లింపులను ప్రోత్సహించే అవకాశం ఉందని ఆ సంస్థ పేర్కొంది. దీనివల్ల ప్రస్తుతం విస్తృతంగా వినియోగంలో ఉన్న డిజిటల్ చెల్లింపుల వ్యవస్థపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రభుత్వం మాత్రం యూపీఐ

వ్యవస్థను దీర్ఘకాలికంగా కొనసాగించేందుకు, చెల్లింపు వ్యవస్థలోని బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, యాప్ సంస్థలకు సంబంధించిన ఖర్చులను భర్తీ చేసేందుకు ఈ ఎం డి ఆర్విధానం తీసుకొచ్చినట్లు చెబుతోంది. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే యూపీఐ లావాదేవీలు పూర్తిగా ఉచితంగానే ఉంటాయని, రూ.2 వేల వరకు వ్యాపార చెల్లింపులపైనా ఎం డి ఆర్‌ఉం డదని స్పష్టం చేసింది.

సీటీఐ కీలక డిమాండ్లు

రూ. 2,000 దాటిన యూపీఐ చెల్లింపులకు ఎం డి ఆర్ ఛార్జీల నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి.

రూపే కార్డులు, యూపీఐ సేవల కోసం వ్యాపారులపై లేదా వినియోగదారులపై ఎలాంటి రుసుము విధించకూడదు.

ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే, దేశవ్యాప్తంగా వ్యాపారుల నిరసన చేపడతాం.

ఎం డి ఆర్ వల్ల డిజిటల్ లావాదేవీల ఖర్చు పెరిగి, నగదు చెల్లింపుల వైపు మళ్లడం ద్వారా వ్యాపారులు, వినియోగదారులు ఇద్దరిపై ప్రభావం పడుతుందని సీటీఐ పేర్కొంది. యూపీఐ, రూపే లావాదేవీలు ఉచితంగానే కొనసాగాలన్న తమ డిమాండ్‌ను ఆ సంస్థ పునరుద్ఘాటించింది.

# పట్టభద్రుల ఎన్నికల కోసం దరఖాస్తు



**● 20న ఈసీ పబ్లిక్ నోటీసు**

**నవంబర్ 6 వరకు స్వీకరణ**

**టి మీడియా , సెప్టెంబర్ 17 ,హైదరాబాద్ బ్యూరో :**

రాష్ట్రంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలకు ఈసీ కసరత్తు చేపట్టింది. మహబూబ్‌నగర్–హైదరాబాద్–రంగారెడ్డితో పాటు వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూలు ప్రకటించింది. ఎమ్మెల్సీలు వాణిదేవి, తీన్మార్ మల్లన్న పదవీకాలం మార్చితో ముగియనుండటంతో ఆ స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు కొత్తగా ఓటర్ల జాబితా తయారు చేయనున్నారు.

డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా

ఈనెల 28న పట్టభద్రుల ఓట్ల నమోదు కోసం ఎన్నికల కమిషన్ పబ్లిక్ నోటీసు ఇవ్వనుంది. నవంబరు 6 వరకు ఓటు నమోదు కోసం పట్టభద్రుల నుంచి ఫారం 8 దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబరు 25న రెండు నియోజకవర్గాల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తారు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను స్వీకరిస్తారు. డిసెంబరు 30న పట్టభద్రుల ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రకటించనుంది.

# రోజువారీ కూలి రూ.600 చెల్లించాలి



**వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు కే.నాగేశ్వరరావు**

**టీ మీడియా,సెప్టెంబర్17,సింగరేణి(కారేపల్లి):** నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.గురువారం కారేపల్లి మండలం బొక్కలతండాలో నిర్వహించిన వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద,మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు.ధరలను నియంత్రించి సామాన్యులకు ఉపశమనం కల్పించాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.చౌక దుకాణాల ద్వారా బియ్యంతో పాటు వంటనూనె,పప్పులు,పంచదార,చింతపండు,గోధుమలు తదితర 14 రకాల నిత్యావసర సరుకులను ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు.పేద కుటుంబాలపై ధరల భారం తగ్గించేందుకు ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు తగ్గిపోయి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు కూలి పనులు దొరకడం లేదన్నారు.ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు.కొలతలతో సంబంధం లేకుండా కార్మికులకు రోజువారీ కూలి రూ.600 చెల్లించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచి పేద,వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ హామీల అమలుకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో అవసరమైన నిధులు కేటాయించి విడుదల చేయాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు షేక్ సైదులు మేస్త్రి,బానోత్ శ్రీను,మాలోత్ బాలు,అజ్మీర వినోద్ కుమార్,బావుసింగ్, రాములు,వీరన్న,సక్కుబాయి,సరోజిని,దేవి, శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్‌కు మూలస్తంభాలు

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**టీ మీడియా,సెప్టెంబర్17, ముదిగొండ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే మూలస్తంభాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బీఎల్ఏలు, జోన్ ఇన్‌ఛార్జులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వనం వారి కృష్ణాపురంలో నిర్వహించిన బీఎల్ఏలు, జోన్ ఇన్‌ఛార్జుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను భట్టి వివరించారు. త్వరలో అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల 'ఇందిరమ్మ భీమా' సౌకర్యం కల్పిస్తామని, ప్రీమియంను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. ఎన్నికలు, ఓటర్ల నమోదు ప్రక్రియలో కష్టపడి పనిచేసిన కార్యకర్తల సేవలను పార్టీ మరచిపోదని, వారి పిల్లల చదువులకు తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.విద్యార్థులతో ఆప్యాయంగా..వనం వారి కృష్ణాపురం పాఠశాలను సందర్శించిన భట్టి విక్రమార్క విద్యార్థులతో ముచ్చటించారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనం రుచిగా ఉంటున్నాయా అని అడగ్గా బాగున్నాయని విద్యార్థులు తెలిపారు. పాఠశాలకు గణిత ఉపాధ్యాయుడిని నియమించాలని



విద్యార్థులు కోరడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరను ఆదేశించారు. మధిర నియోజకవర్గంలో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నమూనాలను పరిశీలించి, నవంబర్ 1 నాటికి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

చిరుమర్రి చెరువుకు పర్యాటక శోభ

చిరుమర్రి చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు రూ.2.90 కోట్లతో చేపట్టనున్న పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఫుడ్ కియోస్క్‌లు, గెజిబోలు, ఆధునిక టాయిలెట్లు, ల్యాండ్‌స్కేప్, నడక దారులు, పార్కింగ్ తదితర వసతులు కల్పించనున్నారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.రూ.40 లక్షలతో గ్రంథాలయంముదిగొండ మండల కేంద్రంలో గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ.40 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వనం వారి కృష్ణాపురంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి కూడా శంకుస్థాపన చేశారు.కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, పీసీసీ పరిశీలకుడు దుద్దిల్ల శ్రీనివాస్ బాబు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి




**చీమలపాడులో తావుర్యా 28వ వర్ధంతి**

**టీ మీడియా,సెప్టెంబర్17,సింగరేణి(కారేపల్లి):** అధికార,ప్రతిపక్ష నేతలు పరస్పరం చేసుకుంటున్న భూ ఆక్రమణల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలను నిగ్గు తేల్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మెరుగు సత్యనారాయణ,మండల కార్యదర్శి కె.నరేంద్ర డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.కారేపల్లి మండలం చీమలపాడులో గురువారం మాలోత్ తావుర్యా 28వ వర్ధంతి,వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల సభను అజ్మీర శోభన్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు.ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతమైన సింగరేణి మండలానికి సాగునీటి సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు.ఏదో ఒక ప్రాజెక్టు ద్వారా మండలానికి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడంతో పాటు మండలంలో విద్య,వైద్య సౌకర్యాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.చీమలపాడు ప్రాంతంలో మాలోత్ తావుర్యా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడారని నాయకులు గుర్తుచేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ఉద్యమించడమే అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యనమనగండ్ల రవిబాబు,వల్లబోయిన కొండలరావు,సూరపాక సర్వయ్య,ధరావత్ వినోద్ కుమార్,రాసబంటి పుల్లయ్య,మన్నెం బ్రహ్మయ్య,పోతురాజు చంద్రావు,అజ్మీర రాందాస్,శేరు వెంకటేశ్వర్లు,రాచర్ల రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష

**వైరా, సెప్టెంబర్ 17,టీ మీడియా ,** మున్సిపల్ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం నిమజ్జనం నిర్వహించనున్న నల్లచెరువును అధికారులు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు, విద్యుత్, పారిశుద్ధ్యం, అగ్నిమాపక, ట్రాఫిక్ తదితర ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కమిషనర్



రామచంద్రరావు, తహసీల్దార్ సురేష్, ఎస్ఐ పి. రామారావు, ఫైర్ ఆఫీసర్, ఐఖీూ, ఎలక్ట్రిసిటీ ఐజు, ూజు, మున్సిపల్ మేనేజర్ సుధీర్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో తెలంగాణ



**డిప్యూటీ సీఎం భట్టి**

**టి మీడియా , సెప్టెంబర్ 17 ,ఖమ్మం :** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుస్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య పాలనలోకి అడుగుపెట్టిన తెలంగాణ 1,000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఉద్యమించిన యోధుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం పూర్తి చేసుకున్న పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యతనిచ్చామని డిప్యూటీ సీఎం తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా రూ. 343.44 కోట్లు ఆదా చేసుకున్నారని వివరించారు.రైతు భరోసా ద్వారా ఖమ్మం జిల్లాలోని 3,41,913 మంది రైతులకు రూ. 427.96 కోట్లు అందించామని, పంట రుణమాఫీ కింద 1,31,760 మంది రైతులకు రూ. 912.61 కోట్ల రుణభారం నుంచి విముక్తి కల్పించామని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుంచి రక్షించేందుకు రూ. 525.36 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేస్తూ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య వసతులను కల్పిస్తున్నామని తెలిపారు

# 'మేమేం చేశాం నాన్నా?

**మాకు ఆ కూల్‌డ్రింక్ ఎందుకు ఇచ్చావ్'?**

**టి మీడియా , సెప్టెంబర్ 17 , ఖమ్మం :** ఆ కన్నతండ్రికి చేతులెలా వచ్చాయో! ఒకప్పుడు ఎంతో అల్లారు ముద్దుగా చిన్నారులను పెంచిన అతని చేతులే నేడు తన పిల్లల ప్రాణాలకు యమపాశాలయ్యాయి. కూల్? డ్రింక్?లో పురుగు మందు కలిపి తన ఇద్దరు పిల్లలకు తాగించి, అనంతరం తానూ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడో తండ్రి. ఈ విషాద ఘటనలో తండ్రీకుమార్తె ప్రాణాలు కోల్పోగా, కుమారుడి పరిస్థితి విషమంగా ఉంది.

20 ఎకరాల్లో వ్యవసాయం

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అప్పలనరసింహాపురం గ్రామానికి చెందిన పుసులూరి శ్రీనివాస రావు (45), అతని భార్య లీలకు ఇద్దరు పిల్లలున్నారు. కుమార్తె లాస్య(14), కుమారుడు నిఖిల్. తమ ఇద్దరు పిల్లలను సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని పాఠశాలలో చదివిస్తున్నారు. ప్రస్తుతం లాస్య ఎనిమిదో తరగతి, నిఖిల్ నాలుగో తరగతి చదువుతున్నారు. శ్రీనివాస రావుకు సొంతంగా 10 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దీంతో పాటు పక్కనే ఏపీ సరిహద్దులో ఉన్న జగ్గయ్యపేట మండలం గండ్రాయి వద్ద మరో 10 ఎకరాలను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు.

కౌలు పొలానికి చిన్నారులను వెంటబెట్టుకొని

ఇటీవల వినాయక చవితి సెలవులకు శ్రీనివాసరావు కుమార్తె లాస్య ఇంటికి వచ్చింది. కుమారుడు నిఖిల్? హాస్టల్‌లోనే ఉన్నాడు. సెలవులు ముగిసిన తర్వాత బుధవారం రోజున శ్రీనివాసరావు తన కుమార్తెను బైక్?పై కోదాడకు తీసుకెళ్లాడు. అక్కడ హాస్టల్?లో ఉన్న కుమారుడిని కూడా వెంటబెట్టుకొని ఏపీలోని గండ్రాయి సమీపంలో కౌలు చేస్తున్న పొలానికి



తీసుకెళ్లాడు. అక్కడ గడ్డి మందు కలిపిన శీతల పానీయాన్ని తాను తాగి, అనంతరం తన ఇద్దరు పిల్లలకు కూడా తాగించాడు. దీంతో కొద్దిసేపటికే తండ్రి, కుమార్తె స్పృహ కోల్పోగా, నిఖిల్ తీవ్రంగా వాంతులు చేసుకోవడం మొదలుపెట్టాడు.

చికిత్స పొందుతూ కుమార్తె మృతి

బాధ భరించలేక పొలం నుంచి బయటకు తూలుతూ వస్తున్న బాలుడిని స్థానికులు గమనించారు. చిన్నారిని ఆరా తీసి జరిగిన విషయం తెలుసుకున్నారు. వెంటనే బాలుడితో పాటు తండ్రీకుమార్తెను గండ్రాయి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అనంతరం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే శ్రీనివాసరావు మరణించాడు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే లాస్య కూడా ప్రాణాలు విడిచింది. నిఖిల్ పరిస్థితి విషమంగా ఉండటంతో అతణ్ని హైదరాబాద్?లోని మరో హాస్పిటల్?కు తరలించారు. శ్రీనివాసరావు ఈ దారుణానికి ఎందుకు పాల్పడ్డాడో కారణాలు ఇంకా తెలియరాలేదు.

ఆత్మహత్య పరిష్కారం కాదు

జీవితమన్నాక ఏదో ఓ సందర్భంలో సమస్యలు రావడం సహజమని, వాటికి సరైన రీతిలో ఆలోచిస్తే పరిష్కార మార్గాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మీకు ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలు వచ్చినా, తీవ్ర ఒత్తిడిలో ఉన్నా, మీ సమస్యను ఎవరితోనైనా పంచుకోవాలని అనుకుంటున్నా మీకు సహకరించేందుకు హెల్ప్?లైన్ సెంటర్లు సిద్ధంగా ఉన్నాయి. అందుకోసం స్నేహ ఫౌండేషన్ – 04424640050 (24ఞ7 అందుబాటులో ఉంటుంది) లేదా టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హెల్ప్‌లైన్ – 9152987821కి సంప్రదించవచ్చు. వీరు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంటారు. వారిని సంప్రదించి మీ సమస్యలను వివరించవచ్చు. తద్వారా తగిన పరిష్కార మార్గాలను పొందొచ్చు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ధ్యేయం



**⏭ రాష్ట్ర మంత్రి : పొంగులేటి**

**టీ మీడియా, సెప్టెంబర్ 17 ,కూసుమంచి:**
ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలబడి, పేద కుటుంబాలకు వైద్య చికిత్స కోసం ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శనమని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అనారోగ్య కారణాలతో వైద్య చికిత్స పొందిన 173 మంది లబ్ధిదారులకు,50,86000 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను, మండలంలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, మునగపల్లి గ్రామానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలను గురువారం మంత్రి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, రైతులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అన్నారు. పేదవారి సొంత ఇంటి కల తీర్చేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు కట్టించుతుందని ఆయన చెప్పారు. పూర్తి నిరుపేదలైన వారికి ఇంటి స్థలం సైతం ఇచ్చి ఇండ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజా సంక్షేమం అభ్యున్నతి కోసం ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం గా ముందుకు కొనసాగుతుందని మంత్రి శ్రీనివాసరెడ్డి చెప్పారు ఈ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టర్ దివాకర, ఖమ్మం జిల్లా సిపి సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీవో జి నరసింహారావు , కూసుమంచి తహసిల్దార్ సైదులు , కూసుమంచి ఎంపీడీవో జస్వంత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి గోపాల్ రావు, పాలేరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టి శ్రీనివాసరెడ్డి, అజ్మీరా హేరా మాన్ తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర జాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు ఉపేందర్ రావ్, భారీ వీరభద్రం, చాట్ల పరశురాం, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యం, సర్పంచులు వీరయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యత



**⏭ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**టి మీడియా, సెప్టెంబర్ 17 , ఖమ్మం రూరల్ :**
పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రణాళిక ప్రకారం మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి లోని క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకొని..వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా డంపింగ్ యార్డ్, సీసీ రోడ్లు, స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి.. అర్హులైన నిరుపేదలకు ప్లాట్లు పంపిణీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జంక్షన్ల మధ్య ప్రధాన రోడ్ల విస్తరణ, జాతీయ రహదారి అనుసంధానంతో డబుల్ లైన్ రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు ఒకే చోట అందించేందుకు అత్యాధునిక సమన్వయ కార్యాలయ పురోగతిపై, నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ల పురోగతిపై చర్చించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి



**⏭ పోడు భూములకు హక్కు పత్రాలు అందించాలి**

**టీ మీడియా,సెప్టెంబర్17,సింగరేణి(కారేపల్లి):**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు రాజ్యాంగం,చట్టాలు కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలరాస్తున్నాయని తెలంగాణ గిరిజన సంఘం సింగరేణి మండల నాయకులు అజ్మీర శోభన్ నాయక్,బానోత్ బన్సీలాల్ విమర్శించారు. గిరిజనుల భూములు,అటవీ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో నిర్వహించనున్న తెలంగాణ గిరిజన సంఘం 4వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సింగరేణి మండలం పాటిమీదిగుంపులో గ్రామ సర్పంచ్ గుగులోతు సుజాత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శోభన్ నాయక్,బన్సీలాల్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా జీవిస్తున్న గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ద్వారా దక్కాల్సిన హక్కులను పూర్తిస్థాయిలో కల్పించాలని కోరారు.పోడు భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజనులకు హక్కు పత్రాలు అందించి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.గిరిజనుల జీవనాధారమైన జల్--జంగల్--జమీన్‌పై వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.అటవీ హక్కుల చట్టంలో మార్పుల పేరుతో గిరిజనుల హక్కులను బలహీనపరిచి,అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తోందని వారు ఆరోపించారు.అడవులపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనుల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు.గిరిజన ప్రాంతాల్లో విద్య,వైద్యం,ఉపాధి,తాగునీరు,రహదారులు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని,గిరిజన యువతకు విద్య,ఉద్యోగ అవకాశాలు పెంచాలని కోరారు.గిరిజనులకు చట్టబద్ధంగా సంక్రమించిన హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు,పోడు భూముల హక్కులు,అటవీ హక్కుల చట్టం అమలు,విద్య--ఉపాధి అవకాశాలు,గిరిజన ప్రాంతాల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు.సింగరేణి మండలం నుంచి గిరిజనులు,సంఘం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు ధరావత్ వినోద్ కుమార్,భూక్య మల్సూర్,సుమలత తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 వేలు చెల్లిస్తే.. రూ.4 వేల వాటాధనం సర్టిఫికెట్




**⏭ ఎఫ్‌పీవోతో మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు**

**⏭ కారేపల్లి సొసైటీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం**

**టీ మీడియా,సెప్టెంబర్17,సింగరేణి(కారేపల్లి):**
రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీవో) ద్వారా రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు.గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కారేపల్లి సొసైటీ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులను సంఘటితం చేసి వ్యవసాయంలో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించడంతో పాటు వారు పండించిన ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంలో ఎఫ్‌పీవోలు ఉపయోగపడతాయని తెలిపారు.రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు,ఎరువులు,పురుగుమందులను అందుబాటులో ఉంచేందుకు అవకాశం ఉంటుందన్నారు.రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించేలా మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు నిల్వ కేంద్రాలు,ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.తద్వారా పంట చేతికొచ్చిన వెంటనే తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితిని తగ్గించి రైతులకు ప్రయోజనం చేకూర్చవచ్చన్నారు.రైతులు రూ.2 వేల వాటాధనం చెల్లించి ఎఫ్‌పీవోలో సభ్యులుగా చేరాలని కోరారు.సభ్యత్వం పొందిన రైతుకు రూ.4 వేల విలువైన వాటాధనం సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు.సొసైటీ నుంచి రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.తద్వారా ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ ప్రయోజనాన్ని పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు,సంఘ కార్యదర్శి బొల్లు హనుమంతరావు,పాలకవర్గ సభ్యులు అడ్డగోడ ఐలయ్య,మర్సకట్ల రోశయ్య,కొత్తూరు రామారావు,డేగల ఉపేందర్,వడ్డే ఆదిలక్ష్మి,మధ్యాహ్నపు శ్రీను,రైతులు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిథిల ఇంట్లో పాముల భయం

**టీ మీడియా,సెప్టెంబర్17, ముదిగొండ :**
ముదిగొండ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ఇంట్లో పాములు, తేళ్లు సంచరిస్తుండటంతో కుటుంబసభ్యులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారు. ఇటీవల రాత్రి నిద్రిస్తున్న సమయంలో 8వ తరగతి విద్యార్థిని వల్లంకొండ మేర్సీని కట్లపాము కాటేయడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో మరోసారి విషసర్పాలు వస్తే ప్రాణాపాయం తప్పదని కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ ఇంట్లో ఉండలేమని, ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటిని పరిశీలించి, అర్హతను పరిశీలించి



ప్రభుత్వ గృహ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయడంతో పాటు అత్యవసర సహాయం అందించాలని కోరుతున్నారు. చిన్నారి పాముకాటుకు గురైన నేపథ్యంలో అధికారులు



తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం

**● బొర్రా రాజశేఖర్**

**టీ మీడియా , సెప్టెంబర్ 17, వైరా:**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వైరా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ చారిత్రక ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, రైతాంగ సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు మరింతగా కృషి చేయాలని, రైతులకు అవసరమైన సేవలు అందించడంలో సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ అక్కిశెట్టి రామకృష్ణ, పాలకవర్గ డైరెక్టర్లు, సొసైటీ సిబ్బంది మాచవరపు అప్పారావు, దేరంగుల నర్సింహారావు, ఇతర సిబ్బంది, పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.




# కార్యకర్తలే నా బలం.. నా ఊపిరి



**● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**టీ మీడియా,సెప్టెంబర్17, ముదిగొండ :**
కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సేవలందిస్తున్న కార్యకర్తలే తన బలమని, వారే తన ఊపిరి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. చిరుమర్రి గ్రామంలో గురువారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా ఆయన తన చిన్న కుమారుడితో కలిసి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పరసాగాని సైదులు గౌడ్ నివాసానికి వెళ్లారు. సైదులు గౌడ్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. తమ నివాసానికి స్వయంగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రికి సైదులు గౌడ్ కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్వాపురం లో ప్రజా పాలన దినోత్సవం




**టీ మీడియా,సెప్టెంబర్ 17,అశ్వాపురం:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బానోత్ సదర్ లాల్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజలకు అందుతున్న సేవలు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ -- స్వచ్ఛ 2026--27 కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గ్రామసభలో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న వివిధ పారిశుధ్య పనులు, రోజువారీ కార్యక్రమాలు, గ్రామసభల నిర్వహణ తదితర వివరాలను ప్రజలకు వివరించారు.అదేవిధంగా గత రెండు నెలల కాలంలో గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటికి చేసిన ఖర్చుల వివరాలను గ్రామసభలో సభ్యులకు, ప్రజలకు తెలియజేశారు.గత రెండు నెలల్లో గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి వీధిని శుభ్రపరచడం, కాలువలను పునరుద్ధరించడం, గ్రామ పారిశుధ్య నిర్వహణ కోసం నూతన ట్రాక్టర్‌ను కొనుగోలు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.అలాగే వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సీసీ రోడ్ల వద్ద కల్వర్టుల నిర్మాణం, మట్టి రోడ్లలో బురద ఉన్న ప్రాంతాల్లో వెట్ మిక్స్ వేయడం ద్వారా రోడ్లను మెరుగుపరచడం జరిగిందని వివరించారు.గ్రామంలో ఇప్పటికే పలు అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రజల సహకారంతో అశ్వాపురం గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి చేసి, పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుల్లూరి ప్రకాశరావు, పంచాయతీ సెక్రటరీ యాకుబ్, వార్డు సభ్యులు నూకల లింగయ్య, చిక్కా పద్మ, వేములపల్లి హసిత, జరుపుల కౌసల్య, పాయం నాగేంద్రబాబు, చెట్టుపల్లి రామాదేవి, కోర్స ముత్తమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేవాలయానికి 10 తులాల వెండి విరాళం



**టీ మీడియా, సెప్టెంబర్ 17 పెబ్బేరు:** పెబ్బేరు పట్టణంలోనీ ప్రసిద్ధిగా పూజలు అందుకుంటున్న షిరిడి సాయిబాబా దేవస్థానం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో నాసనెల్లి గ్రామానికి చెందిన చెన్నయ్య ధర్మపత్ని లక్ష్మీల కుమారుడు సాయితేజ 26000 వేల రూపాయల విలువ గల 10తులాల వెండి కడియాన్నీ షిరిడి సాయిబాబా దేవాలయానికి విరాళంగా అందజేశారు ఆలయ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని విరాళం అందించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు షిరిడి సాయినాథుని అనుగ్రహ ఆశీస్సులు ఉండాలని షిరిడి సాయి సేవ సమితి కోరింది షిరిడి సాయి సేవా సమితి తరుపున దాతకు చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నవీనాచార్యులు షిరిడి సాయి సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో వలసల జోరు



**టి మీడియా, సెప్టెంబర్ 17 ఖమ్మం రూరల్ :** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీ లో చేరిన సిపిఎం పార్టీ నాయకులు ఖమ్మం రూరల్ ఎం వి పాలెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ , ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం , మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరి హరినాధ బాబు, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి , మద్ది వీరా రెడ్డి , మద్ది కిషోర్ రెడ్డి, సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్ , సర్పంచ్ పాపా నాయక్ , ప్రతాపనేని రఘు , గుండు నాగేశ్వరావు , బుర్ర రాజేష్ , ర్ ఆరెంపుల బద్రిసాయి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ప్రజాపాలన దినోత్సవం

**వైరా, సెప్టెంబర్ 17,టీ మీడియా :** వైరా పురపాలక సంఘం కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన పాలన, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర పౌర సేవలను అందించేందుకు పురపాలక సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులతో పాటు పురపాలక సంఘం కార్యాలయ సిబ్బంది, పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనతో సమస్యల పరిష్కారం

● ఎం పి డి ఓ : జస్వంత్ కుమార్

**టీ మీడియా, సెప్టెంబర్ 17, కూసుమంచి:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన అన్ని వర్గాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో దోహదపడుతుందని కూసుమంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాటిపాముల జస్వంత్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి ద్వారా సమస్యలు నేరుగా సంబంధిత అధికారికి చేరుతున్నాయని, కొన్ని ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. వ్యక్తిగత, సామూహిక సమస్యలను ప్రజల నుండి స్వీకరించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం, నిర్దిష్ట కాలపరిమితిలోగా పరిష్కారం కృషి చేస్తున్నట్లు ఆయన సవివరంగా చెప్పారు. గతంలో సమస్యల ఫిర్యాదు కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లేవారని, అయితే ప్రజాపాలన అమలుతో, మండల స్థాయిలో ప్రజలకు సేవలు ఎంతో చేరువయ్యాయని ఆయన అన్నారు. దాంతో ప్రజల సమయం, ఖర్చు అదావుతున్నాయని, అలాగే పారదర్శకతతో, ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రజలు తమ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న, ప్రతివారం నిర్వహించు ప్రజాపాలన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తాటిపాముల జస్వంత్ కుమార్ కోరారు. ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో కూసుమంచి ఎం పీ ఓ హనుమంతరావు, సూపరింటెండెంట్ ఉదయశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కండువా వేసుకుని స్కూలుకు

● విద్యార్థిపై చెయ్ చేసుకొన్న మాస్టారు

**టీ మీడియా, సెప్టెంబర్ 17, పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోనీ సంస్కార్ స్కూల్‌లో వినాయక చవితి సందర్భంగా విద్యార్థి కండువా వేసుకుని పాఠశాలకు వచ్చాడనే కారణంతో ఓ మాస్టారు విద్యార్థిని కొట్టినట్లు ఆరోపణలు వెలువడ్డాయి .విద్యార్థిపై చేయి చేసుకున్న ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థిని కొట్టిన ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేశారు .ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పాఠశాల యాజమాన్యం వివరణ ఇవ్వాల్సి ఉంది ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులపై ఎలాంటి శారీరక దాడులు జరగకుండా పాఠశాల యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఎ బి వి పి నాయకులు కోరుతున్నారు.




# నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**టీ మీడియా ,సెప్టెంబర్ 17, ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో గురువారం రోజు దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేసిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి , వనపర్తి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షుడు అయ్యావారి ప్రభాకర్ రెడ్డి. మూడో వార్డులో సొంత నిధులతో హైమాక్స్ లైట్లు ప్రారంభించి ఆరో వార్డులో నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సందర్భంగా సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్నా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి . మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు త్రాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నాడంతో విద్యార్థుల యొక్క సమస్యలను ఆయన దృష్టికి రావడంతో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆయన విద్యార్థులకు త్రాగునీటి సమస్య తీరుస్తానని ఆయన గతంలో విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం విద్యార్థులకు త్రాగడానికి ఆయన సొంత నిధులతో బోరు మోటర్ వేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్ జిందె జ్యోతి శ్రీనివాసులు ,భరత్ , లలిత రాజు ,మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ జిల్లా కౌన్సిలర్ నెంబర్ ఆంజనేయులు ముదిరాజ్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్, సురేష్ విష్ణువర్ధన్ రెడ్డి, చెట్ల నరేందర్ ,రేజింతల శ్రీనివాసులు, రాము బీజేవైఎం మండల అధ్యక్షుడు సుమంత్ శ్రావణ్ పుల్లరి రమేష్, చందు రాఘవేంద్ర రెడ్డి ,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



# కౌన్సిలర్ డమ్మీ.. 'షాడో'నే మమ్మీ

● ప్రోటోకాల్‌కు పాతర

**టి మీడియా, సెప్టెంబర్ 17 , ఖమ్మం రూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీలో సెప్టెంబర్ 17న జరిగిన "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" వేడుకల్లో 6వ వార్డు మహిళా కౌన్సిలర్‌కు బదులుగా ఆమె భర్త కొబ్బరికాయ కొట్టడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో అధికారికంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు, జెండా ఏదులపురం మున్సిపాలిటీ ఆఫీస్ నందు జరిగిన కార్యక్రమానికి మహిళా కౌన్సిలర్ హాజరుకావాల్సి ఉండగా, ఆమెకు బదులుగా ఆమె భర్త ప్రోటోకాల్‌ను ఉల్లంఘించి కొబ్బరికాయ కొట్టారు చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వం చట్టాలు తెచ్చినప్పటికీ.. క్షేత్రస్థాయిలో ఇంకా "భర్తల పాలన" (కౌన్సిలర్ భర్తల జోక్యం) కొనసాగుతుండటంపై ప్రతిపక్షాలు, మహిళా సంఘాలు మరియు స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం: ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రోటోకాల్ స్థానం లేకపోయినప్పటికీ, అధికారులు వారిని అనుమతించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయినూతనంగా ఏర్పాటైన ఎదులాపురం మున్సిపాలిటీలో ఇలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘనలు మరియు 'భర్తల జోక్యం' పై ఉన్నతాధికారులు స్పందించి, భవిష్యత్తులో అధికారిక కార్యక్రమాల్లో మహిళా ప్రజాప్రతినిధులకు మాత్రమే ప్రాధాన్యత దక్కేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# అశోక్ నగర్ లో సమస్యలకు పరిష్కారం

● స్పందించిన కౌన్సిలర్ పల్లె శ్రీదేవి

**టీ మీడియా, సెప్టెంబర్ 17, రామకృష్ణాపూర్;** క్యాతనపల్లి మున్సిపాలిటీ 18వ వార్డు అశోక్ నగర్ లో చాలాకాలంగా పాడైన కాలనీ రోడ్డు మరమ్మత్తు పనులను కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి గురువారం పనులను చేపట్టించారు. అలాగే వార్డులో పనిచేయని హైమాస్ట్ లైట్ ను మున్సిపల్ సిబ్బందితో మరమ్మత్తు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, బోనగిరి రవీందర్, ఇబ్రహీం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

